అన్నపూర్ణా దేవిగా అమ్మవారు



మార్టూరు: అన్నపూర్ణాదేవి అలంకరణలో విశేషంగా అలంకరించిన అర్చకులు



పేరాలలో శాకంబరీదేవి అలంకారంలో అమ్మవారు



అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు



వేటపాలెం: కాత్యాయిని దేవిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు



పర్చూరు: అలంకరణలో అమ్మవారు



జాగర్లమూడిలో ఉజ్జయిని మహంకాళిగా అమ్మవారు

కారంచేడు: దేవీ సరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగుతున్నాయి. దసరా నవ రాత్రులు పురస్కరించుకొని బుధవారం మూడో రోజున వేకువజాము నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కారంచేడు రెండు చెరువుల మధ్య కొలువైన వైష్ణవీ దుర్గామాత ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణా దేవిగా అలంకరించారు. గ్రామంలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం, వేణుగోపాలస్వామి గుడి, పెదబజారు శివాలయం, వెంకటేశ్వరస్వామి వారి గుడి, సాయి మందిరం, కట్టమల్లేశ్వరస్వామివారి గుడి, స్వర్ణ వెంకటేశ్వరస్వామివారి ఆలయం, గంగమ్మగుడి, శివాలయం, వల్లభరాయస్వామివారి ఆలయం, తిమిడెదపాడు భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించారు. ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అర్చకులు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

యద్దనపూడి: దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వామహస్తమున అక్షయమైన అన్నపాత్ర, దక్షిణహస్తయున్న ఒక గరిటతో భక్తులకు దర్శనమిచ్చారు. సాక్షాత్తు త్రినేత్రునికే భిక్షను ప్రసాదించిన అమృత మూర్తి అన్నపూర్ణాదేవీని దర్శించటం వల్ల అన్నాదులకు లోటులేకుండా ఇతరులకు అన్నదానం చేసే సౌభాగ్యం కలగటంతో పాటు ఐశ్వర్యం, సంపద చేకూరుతుందని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, దేవీఖండ్గమాల, త్రిశూల, లలిత సహస్రనామార్చన, శ్రీచక్రార్చనలతో అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. జాగర్లమూడిలోని ఉజ్జయినీ మహంకాళీ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవీగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు.

చీరాల అర్బన్: దసరా శరన్నవరాత్రోత్సవాలను పట్టణంలోని పలు దేవాలయాలు, వార్డుల్లో పందిళ్ళ వద్ద ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలో పూజలను నిర్వహించారు. పట్టణంలోని సంతబజారులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి సువర్ణకిరీటం అలంకరించారు. మహిళా సమాజంచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. నవరాత్రులు పాటు ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గుంటూరు మాధవరావు తెలిపారు. అలానే పేరాలలోని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. పేరాలలోని జక్కావారివీధిలో అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పేరాలలోని శ్రీనివాసం అపార్టుమెంట్‌లో అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేశారు. అమ్మవారికి కూరగాయలతో అలంకారం చేశారు. ఈపూరుపాలెంలోని పోతురాజుశిల వద్ద దసరా నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి ప్రతిమ ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.

పర్చూరు(చినగంజాం): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నూతలపాడు గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణదేవి అవతారంలో అలంకరించారు. షేక్ మస్తాన్‌బీ, అమ్మవారికి లడ్డూ ప్రసాదం సమర్పించిన విన్నకోట సతీష్ దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లడ్డు ప్రసాదాన్ని షేక్ మస్తాన్‌బీ, వల్లభరెడ్డి శ్రీనివాసరెడ్డి, పద్మావతి దంపతులు అందజేశారు. ఆలయంలో రాత్రి ఖాజీపాలెం శ్రీ హరిహర భక్తసమాజం వారిచే కె. గోపాలరావు ఆధ్వర్యంలో సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు ఆదిపూడి మోహనకృష్ణ, వల్లభరెడ్డి శ్రీనివాసరెడ్డి, లింగంగుంట సుబ్రహ్మణ్యం, భక్తులు పాల్గొన్నారు.

చినగంజాం: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణదేవి అవతారంల అలంకరించారు. సోపిరాల శ్రీలలికా రామకోటేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ పూజారి శంకరమంచి హనుమంతరావు అలంకరించారు. నున్నా హరనాథ్, నాగలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా రైల్వేస్టేషన్ సెంటర్‌లోని భవానీపురంలో వేంచేసియున్న విజయ కనకదుర్గ దేవాలయంలో మాజేటి శ్రీనివాసశర్మ అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చినగంజాం వాసవీ కన్యకాపరమేశ్వరీ మందిరంలో అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలకంరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

పర్చూరు, ఇంకొల్లు(చినగంజాం): దసరా నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని పర్చూరు కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారిని బుధవారం అన్నపూర్ణదేవిగా అలంకరించారు. ఉభయ దాతలు పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఇంకొల్లు మండలంలోని వంకాయలపాడు గ్రామంలో వేంచేసియున్న పుట్టల కామేశ్వరి దేవీ దేవస్థానంలో అమ్మవారిని బుధవారం అన్నపూర్ణాదేవీగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మార్టూరు: మండలంలోని జొన్నతాళి గ్రామంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని విశేష అలంకారాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉభయ దాతలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

వేటపాలెం: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం వివిధ దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని కాత్యాయిని దేవిగా అలంకరించి పూజలు చేశారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో గల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి స్వామి వారిని శేషవాహనం పై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సామ్రాట్ అశోక్ సాంఘిక నాటక ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది.



కారంచేడులో అన్నపూర్ణా దేవిగా దుర్గామాత



వంకాయలపాడులో అన్నపూర్ణదేవిగా అమ్మవారు



పర్చూరు: అన్నపూర్ణదేవి అవతారంలో అమ్మవారు



సోపిరాల ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న భక్తులు

క్లుప్తంగా

నరసింహ స్వామి కల్యాణం నేడు

అద్దంకి: శింగరకొండపైనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో గురువారం స్వామివారికి కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈఓ శ్రీనివాసరావు, దేవస్థాన కమిటీ చైర్మన్ ఉంజి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ కల్యాణం స్వామవారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్ర సందర్భంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పాల్గొనదలచిన దంపతులు రూ.1,116 చెల్లించాలని తెలిపారు. దంపతులకు స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారన్నారు.

వైవీని కలిసిన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు



వైవీ సుబ్బారెడ్డితో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి

అద్దంకి: వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు బుధవారం రాజ్యసభ సభ్యుడు, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీప్రసాద రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గానికి నూతనంగా నియమించిన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ రాకతో పార్టీ శ్రేణుల్లో జోష్ వచ్చిందని చెప్పారు. ఆయన సారథ్యంలో పార్టీ జెండాను రాబోయే ఎన్నికల్లో ఎగురవేయడానికి తమ వంతు కృషిచేస్తామని చెప్పారు.

బాధితులను పరామర్శించిన నూతన సమన్వయకర్త



బాధితులను పరామర్శిస్తున్న సమన్వయకర్త అశోక్ కుమార్, నాయకులు

అద్దంకి: బల్లికురవ మండలం కొప్పెరపాడు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను నియోజకవర్గ నూతన సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ బుధవారం పరామర్శించారు. మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన వారు నరసరావుపేట వైద్యశాలలో ఉండగా అక్కడ వారి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఆయన వెంట పార్టీ అద్దంకి మండల కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులున్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

మార్టూరు: నవజాత శిశువుకు తల్లిపాలు ముఖ్యంగా ముర్రుపాలు అమృతంతో సమానమని అవకాశం ఉన్నంత వరకు బిడ్డలకు తల్లిపాలు పట్టాలని ఐసీడీఎస్ పర్చూరు ప్రాజెక్ట్ సీడీపీఓ సుభద్ర అన్నారు. పోషణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోలలపూడి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని మహిళలకు అనుబంధ పోషకాహారం.. తల్లులు, బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్, సూపర్‌వైజర్ కె. పద్మ, అంగన్‌వాడీ కార్యకర్త సాధినేని కవిత, ఆశ వర్కర్ చిన్నమ్మాయి హాజరయ్యారు.

ఘనంగా భావన్నారాయణ గ్రామోత్సవం

చినగంజాం: స్థానిక భావన్నారాయణ స్వామి ఆలయంలో వేంచేసియున్న శ్రీభూ సమేత భావన్నారాయణ స్వామి 18 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. మూడవ రోజు పూజా కార్యక్రమంలో బాగంగా ఆలయంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. వేద పండితులు పరాశరం రామాచార్యులు బృందం, ఆలయ అర్చకులు ఏఎంఎల్ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. సాయంత్రం భావన్నారాయణ స్వామి వారిని హనుమద్వాహనం పై ఉంచి ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భావన్నారాయణ స్వామి మహిళా కోలాట బృందంచే ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ ధనలక్ష్మి

చినగంజాం: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె. ధనలక్ష్మి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించిన ఆమె పదోన్నతిపై ఎంపీడీఓగా బాపట్ల జిల్లాకు కేటాయించారు. చినగంజాం మండలానికి జిల్లా అధికారులు కేటాయించడంతో ఆమె బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలో విధుల్లో చేరిన ఆమెకు ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

104 సేవలు వినియోగించుకోండి



మాట్లాడుతున్న 104 హెల్త్ సర్వీసెస్ రీజనల్ మేనేజర్



జె.పంగులూరు: 104 సిబ్బందితో పల్నాడు రీజనల్ మేనేజర్ మహమ్మద్ ఖలీమ్



బొల్లాపల్లిలో 104 సిబ్బంది స్థానికులతో జిల్లా అధికారులు

అద్దంకి: మండంలోని శింగరకొండపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న 104 వైద్య శిబిరాన్ని పల్నాడు రీజనల్ మేనేజర్ మహ్మద్ ఖలీమ్ బుధవారం తనిఖీ చేశారు. 104 సేవలు జరుగుతున్న తీరును గురించి, స్వస్తి నరి శాసక్తా పరివార్ అభియాన్ కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ విధి విధానాలను వివరించారు. డాక్టర్ జగదీష్, డీఎం నాగేశ్వరరావు, ఓఈ అఖిల్, 104 సిబ్బంది పాల్గొన్నారు.

మార్టూరు: గ్రామీణ ప్రాంత పేదలకు అవసరమైన వైద్య సౌకర్యాలను కల్పించినప్పుడే 104 సరీ్వసుకు న్యాయం జరిగినట్లని పల్నాడు జిల్లా భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ మహ్మద్ ఖలీం అన్నారు. మండలంలోని బొల్లాపల్లి గ్రామంలో బుధవారం 104 సిబ్బంది ప్రజలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలు పరిశీలించిన ఆయన సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ విధి విధానాల గురించి సిబ్బందికి వివరించారు. ప్రజలకు అందుతున్న సౌకర్యాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ పద్మజ, డీఎం నాగేశ్వరరావు, అఖిల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జె.పంగులూరు: నూజిళ్ళపల్లిలో 104 సిబ్బంది పనిచేస్తుండగా ఖలీమ్ సిబ్బందితో సేవలు గురించి తెలుసుకున్నారు. 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ అనుగుణంగా సేవలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో అనేక రకాల సమస్యలుంటాయని, వాటిని క్షుణంగా పరిశీలించాలని కోరారు. విషజ్వరాలు, డెంగీ, మలేరియా, చికున్ గున్యా వంటి రోగాను పరిశీలించాలని కోరారు. పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ బాల రాజేశ్వరి, డీఎం నాగేశ్వరరావు, ఓయి అఖిల్, 104 సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం.. కుటుంబ ఆరోగ్యం



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి శ్రీహర్ష

యద్దనపూడి: మహిళ ఆరోగ్యమే కుటుంబానికి ఆధారమని మండల ప్రాథమిక వైద్యాధికారి శ్రీహర్ష అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పూనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో మాట్లాడారు. గర్భిణులకు పరీక్షలు, కాన్సర్, టీకాలు, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు.. తదితర అంశాలపై అవగాహన కల్పించారు. హోమియో మెడికల్ ఆఫీసర్ జి. అంజమ్మ, అనంతవరం ఆయుర్వేద వైద్యాధికారి సౌమ్య, సీహెచ్‌ఓ చంద్రశేఖర్, హెచ్‌ఎస్ నాగేశ్వరావు, హెచ్‌వీ సునంద, పంచాయతీ కార్యదర్శి భాగ్యరాజు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● తహసీల్దార్ గోపీకృష్ణ



తహసీల్దార్ గోపీకృష్ణ

చీరాల టౌన్: మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ రెవెన్యూ సేవలను సత్వరంగా అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేయడంతో పాటు ప్రజాసమస్యలను పరిష్కరిస్తానని తహసీల్దార్ కుర్రా గోపీకృష్ణ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు రెవెన్యూ అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రోజులు తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగకుండా ఒక్క రోజులోనే మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు వీఆర్‌వో, డిప్యూటీ తహసీల్దార్‌లకు ఆదేశాలు ఇచ్చామనన్నారు. రెవెన్యూ శాఖలో ప్రధానంగా దళారీ వ్యవస్థకు చెక్ పెట్టామని మండల ప్రజలు తమ పనులకు నేరుగా తనను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రూరల్ మండల పరిధిలో కొన్ని చోట్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో ఆయా ప్రాంతాల్లో పోలీసులు, మైనింగ్ అధికారులను సమన్వయం చేసుకుని ఇసుక అక్రమాలను అడ్డుకోవాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో డీటీ సుశీల, ఆర్ఐలు శేఖర్, సత్యం, వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.

యూరియా అందించి రైతులను ఆదుకోండి



వ్యవసాయాధికారులకు వినతి పత్రం అందజేస్తున్న కావూరి రమణారెడ్డి

చీరాల రూరల్: వ్యవసాయం సాగు చేస్తున్న రైతులందరికీ యూరియా అందించి రైతులను ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ రైతు విభాగం చీరాల అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి బుధవారం రైతులతో వ్యవసాయాధికారులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని చీరాల నగర్, కొత్తపాలెం గ్రామాల్లో వరిసాగు చేస్తున్నారని, ఇంతవరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అందించలేదని వ్యవసాయాధికారుల దృష్టికి తెచ్చారు. దీని వల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. యూరియా వేయకపోవడం వలన పంటల దిగుబడు తగ్గిపోతాయని ఈ ఏడాది పెట్టుబడులు కూడా దక్కే పరిస్థితిలేదన్నారు. తక్షణమే వ్యవసాయాధికారులు స్పందించి రైతులకు యూరియా అందించి ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం ఆశ్వీయూజ మాసం స్వాతి నక్షత్రం చవితి గురువారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ తిమ్మనాయుడు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

ఉల్లికోడు నివారణకు చర్యలు తీసుకోండి



చీరాల: పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

చీరాల రూరల్: ఖరీఫ్‌లో ఆలస్యంగా నారుమడులు సాగుచేయడంతో ఉల్లికోడు ఎక్కువగా ఆశించిందని, రైతులు జాగ్రత్తగా ఉంటూ సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి పి.నిర్మలాదేవి రైతులకు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని దేవినూతల, కావూరివారిపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సాగుచేసిన వరినారు మడులను వ్యవసాయాధికారులు పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు అందించారు. ఉల్లికోడు నివారణకు నారుమడి నాటడానికి పదిరోజులు ముందు సెంటు నారుమడికి 160 గ్రాముల కార్బోఫ్యూరాన్ త్రీజి గుళికలను వేసుకోవాలని సూచించారు. ఆత్మ బీటీఎం జ్యోతి, ఏఈఓ జి. రామారావు, రైతులు పాల్గొన్నారు.

బూదవాడలో నేత్రదానం

ఇంకొల్లు(చినగంజాం): మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన వజ్రాల వెంకటరెడ్డి(68) మృతి చెందడంతో బుధవారం ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఇంకొల్లు రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు శంకర నేత్రాలయం వైద్యులు దాత కార్నియాలను సేకరించారు. కుటుంబ సభ్యులు అన్న అంజిరెడ్డి, వదిన శేషమ్మ, వీరాంజిరెడ్డి, అరుణ, రాజశేఖర్ రెడ్డి, అంబికలను రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, అధ్యక్షులు కోటేశ్వరరావు, కార్యదర్శి అలవల రాఘవరెడ్డి, కోశాధికారులు గోరంట్ల నాగేశ్వరరావు ఇతర సభ్యులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

చీరాల అర్బన్: పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో బుధవారం యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన, బ్లడ్ గ్రూప్ పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో చీరాల ఏరియా వైద్యశాలలోని డాక్టర్లు పాల్గొన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని డాక్టర్ రాజా శైలవస్ అన్నారు. అలానే బ్లడ్ గ్రూపుల వివరాలను తెలుసుకోవడం వలన ఆపద సమయంలో మరొకరికి రక్తదానం చేయవచ్చన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడం వలన ప్రాణాలను కాపాడవచ్చన్నారు. అనంతరం విద్యార్థినులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్.మురళి, ల్యాబ్ టెక్నీషియన్స్ వి.తిరుమలరావు, వి.బాలాజీనాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జీఎస్టీ ఫలాలు పేదలకు అందవా?



మాట్లాడుతున్న గంగయ్య

జె.పంగులూరు: జీఎస్టీ తగ్గింపు ఫలాలు పేదలకు వెంటనే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య కోరారు. గురువారం పంగులూరులో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జీఎస్టీ ధరలను కొన్ని శ్లాబుల వారిగా తగ్గించామని, ఈ తగ్గింపు పేదలకు ఎంతో ఉపయోగమని పాలకులు చెబుతున్నారన్నారు. అయితే ఆ ఫలాలు పేదలకు అందడం లేదని వాపోయారు. జీఎస్టీ రేట్లు తగ్గించినప్పటికీ దుకాణాలు సరుకుల ధరలు మాత్రం తగ్గలేదని అన్నారు. గతంలో కొన్న సరుకులు ఇప్పుడు అమ్ముతున్నామని, జీఎస్టీ ప్రకారం అమ్మకాలు జరపాలంటే మరో 3 నెలలు ఆగాల్సిందేనని వ్యాపారు చెబుతున్నారని తెలిపారు.